ప్రజాశక్తి
గురువారం 11 డిసెంబర్ 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు

విస్తరిస్తున్న స్క్రబ్ టైఫస్

జిజిహెచ్‌కు పెరిగిన బాధితులు - పరిశుభ్రత ద్వారానే బ్యాక్టీరియా పురుగుల నివారణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో స్క్రబ్ టైఫస్ బ్యాక్టీరియా విస్తరిస్తోంది. ఈ బ్యాక్టీరియా బారిన పడి ఇప్పటివరకు రెండు జిల్లాల పరిధిలో ముగ్గురు మృతి చెందగా 60 మంది వరకు చికిత్స పొందుతున్నారు. బాధితుల కోసం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయగా బుధవారం నాటికి 40 మంది చికిత్స పొందుతున్నారు. గుంటూరుతో పాటు తెనాలి, నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు పలు ప్రైవేటు ఆస్పత్రులకు కూడా ఈ కేసులు వస్తున్నట్టు వైద్యులు తెలిపారు. తాజాగా తెనాలి, మేడికొండూరు, వెనిగండ్ల గ్రామాల్లో పలు కేసులు నమోదయ్యాయి.

స్క్రబ్ టైఫస్ వ్యాధి వచ్చిన తరువాత తీవ్ర జ్వరం, ఒళ్లు నొప్పులు, శ్వాస, జీర్ణకోశ సమస్యలు వస్తున్నాయి. పొలం పనులకు వెళ్లే వారికి పురుగు కుడితే కొద్ది రోజుల జ్వరం తరువాత ఇతర సమస్యలు వస్తుండటంతో వారు వైద్యులను సంప్రదించగా పరీక్షల ద్వారా ఈ బ్యాక్టీరియా నిర్ధారణవుతోంది. జ్వరం తగ్గిన వాంతులు, విరేచనాలు వచ్చినా వైద్యులను సంప్రదిస్తే పరీక్షల్లో బ్యాక్టీరియా ఉంటే ఈ దిశగా చికిత్సలు చేయించుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ బ్యాక్టీరియా ప్రాణాంతకం కాకపోయినా మనిషి శరీరంలో ఉండే ఇతర ఆరోగ్య సమస్యలు ప్రాణాలకు ముప్పు తెచ్చిపెట్టే పరిస్థితుల్లో కొంతమంది మృత్యువాత పడుతున్నారు. పురుగు కుట్టిన చోట దద్దుర్లు వచ్చి పుండు ఏర్పడడం కూడా పలువురు గమనించలేకపోతున్నారు.

స్క్రబ్ టైఫస్ అనేది ఒక బ్యాక్టీరియా అని, పొలాలు, గుబురుగా ఉండే పొదలలో నల్లి సైజుల్లో 8 కాళ్లతో ఉండే పురుగు కుడితే తీవ్ర జ్వరం, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వి రమణ

2లో

ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీని అందుకుంటున్న జెకెసి కాలేజీ విద్యార్థుల బృందం

యువజనోత్సవాల విజేత జెకెసి

- ఉత్తమ ప్రదర్శనలతో ఓవరాల్ ఛాంపియన్‌గా స్థానం
- రన్నరప్‌గా వర్సిటీ ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల
- ముగిసిన అంతర్ కళాశాలల యువజనోత్సవాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

విద్యార్థుల కేరింతల మధ్య పండుగ వాతావరణాన్ని తలపిస్తూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మూడ్రోజులుగా నిర్వహిస్తున్న అంతర్ కళాశాలల యువజన ఉత్సవాలు బుధవారం ముగిసాయి. వివిధ ప్రదర్శనల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన జెకెసి కాలేజీ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. రన్నరప్‌గా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆర్ట్స్, కామర్స్ అండ్ లా కళాశాల నిలిచింది. నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, జానపద కళారూపాలు,

2లో

కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - వెల్దుర్తి

అప్పుల బాధ తట్టుకోలేక మండల పరిధిలోని కొత్తపుల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కౌలురైతు బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. బాణావత్ కృష్ణనాయక్ (45)కు సొంత పొలమేమీ లేకపోవడంతో కొన్నేళ్లుగా ఐదెకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పత్తి, మిర్చి పంటలు సాగు చేశాడు. దిగుబడులు సరిగా రాకపోవడంతోపాటు పంటలకు సరైన ధరలు దక్కకపోవడంతో 19.45 లక్షలకుపైగా అప్పులయ్యాయి. వీటిని తీర్చడమెలాగని కొద్దిరోజులుగా కృష్ణనాయక్ తీవ్రంగా మదనపడుతున్నాడు. కుమార్తెకు గతంలోనే వివాహం చేయగా కుమారుడు ముంబాయిలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చదువుతున్నాడు. కృష్ణనాయక్, అతని భార్య దావుల్‌బాయ్ మాత్రమే ఇంట్లో ఉంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి దంపతులిద్దరూ నిద్రపోయారు. మరుసటి రోజు నిద్రలేచేసరికి కృష్ణనాయక్ ఉరికి వేళ్లాడుతుండడం గమనించిన భార్య వెళ్లి పరిశీలించగా అప్పటికే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారు. కృష్ణనాయక్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఇన్‌ఛార్జి ఎస్ఐ డి.అశోక్ తెలిపారు.

అమరావతిలో కాగ్ కార్యాలయానికి అనుమతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రాష్ట్ర రాజధాని అమరావతిలో సిఎజి (కంప్ట్రోలర్ అడిట్ జనరల్-కాగ్) రాష్ట్ర కార్యాలయం ఏర్పాటుకు పరిపాలన అనుమతి లభించినట్టు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 2.05 ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో శాశ్వత ప్రాతిపదికన భవన నిర్మాణ అనుమతులు వచ్చాయని చెప్పారు. అమరావతిలో రూ.80 కోట్లతో అత్యాధునిక రీతిలో తపాలాశాఖ ప్రాంతీయ కార్యాలయం నిర్మించబోతున్నట్టు ఆయన లోక్‌సభలో బుధవారం ప్రకటించారు.

నేడు కోర్టులో లొంగిపోనున్న పిన్నెల్లి సోదరులు

ప్రజాశక్తి - మాచర్ల

జంట హత్యల కేసులో నిందితులుగా ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే వైసిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి గురువారం కోర్టులో లొంగిపోనున్నట్లు తెలిపారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా మాచర్ల నియోజకవర్గంలో సేకరించిన సంతకాల ప్రతులను బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం నుండి పార్టీ కేంద్ర కార్యాలయానికి వాహనంలో పంపించారు. సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో లొంగిపోనున్నట్లు ప్రకటించారు. వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఇద్దరు హత్యకు గురైన కేసులో రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో వీరు ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లగా కొన్ని వెసులుబాటుల అనంతరం రెండు వారాల్లో లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. ఇదిలా ఉండగా పిన్నెల్లి సోదరుల లొంగుబాటు ప్రకటన నేపథ్యంలో గురజాల సబ్ డివిజన్ పరిధిలో సిఆర్‌పిసి 144 సెక్షన్, 162 (1) బిఎన్ఎస్, పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉంటాయని పల్నాడు జిల్లా ఎస్పీ ఒక ప్రకటన జారీ చేశారు. ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

హామీలిచ్చి విస్మరించిన ప్రభుత్వం

- కనీస వేతనం, సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలి
- యాప్‌ల భారాన్ని తగ్గించడంతోపాటు వేధింపులు ఆపాలి
- సమస్యలపై రేపు కలెక్టరేట్‌ల వద్ద అంగన్వాడీల నిరసన
- అడ్డుకునేందుకు ప్రాజెక్టు సమావేశాల నిర్వహణకు ప్రభుత్వ నిర్ణయం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమ్మెకాలపు ఒప్పందాల అమలు, కనీస వేతనాల సాధన, యాప్‌ల భారం తగ్గించాలనే తదితర డిమాండ్లతో ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నరసరావుపేటలోని కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీలు శుక్రవారం నిరసన ప్రదర్శన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లాలోని అంగన్వాడీలంతా పాల్గొనాలని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు గుంటూరు మల్లీశ్వరి పిలుపునిచ్చారు. ఈ మేరకు నరసరావుపేటలోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో మల్లీశ్వరితోపాటు సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి బుధవారం విలేకర్లతో మాట్లాడారు. గతంలో సమ్మె చేపట్టి శుక్రవారం నాటికి రెండేళ్లవుతున్న సందర్భంగా అన్ని కలెక్టరేట్‌ల వద్ద ఈ ఆందోళన చేపట్టనున్నామని, దీనిపై నెల కిందటే పిలుపునిచ్చామని

విలేకర్లతో మాట్లాడుతున్న నాయకులు

2లో

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు.. వెనక ముసుగుల్లో నిందితులు

పోలీసు అధికారిపై తప్పుడు ఫిర్యాదు

మాజీ జర్నలిస్టు సహా ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తన కారుపై తానే దాడి చేయించుకుని ఒక పోలీసు అధికారిపై నింద మోపిన ఘటనలో గుంటూరులోని మాజీ జర్నలిస్ట్ కన్నెగంటి అరుణ్‌బాబు సహా మరో ఇద్దర్ని పట్టాభిపురం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పశ్చిమ డిఎస్‌పి కె.అరవింద్ మీడియాకు బుధవారం వెల్లడించిన వివరాల ప్రకారం... గతనెల 4వ తేదీన అర్ధరాత్రి 11:40 గంటల సమయంలో పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణా నగర్ 2వ లైనులోని సాయితేజ

2లో

హామీలిచ్చి విస్మరించిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, పీడీలు, సిడిపివోలకు ఇప్పటికే వినతులిచ్చామన్నారు. అయితే ఆందోళనలను అణచడానికి ప్రభుత్వం కావాలనే శుక్రవారం ప్రాజెక్టు మీటింగ్ ఏర్పాటు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌరవ వేతనంతో విశేష సేవలందిస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. గత సమ్మె సమయంలో అంగన్వాడీల నిరసన శిబిరానికి వచ్చిన టిడిపి నాయకులు అనేక హామీలిచ్చారని, అధికారంలోకి రాగానే వేతనాలు పెంచుతామని చెప్పి ఇప్పుడు విస్మరించారని అన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలను వరింపజేయాలని, యాప్‌ల భారాన్ని తగ్గించి కొత్త ట్యాబ్‌లు ఇవ్వాలని కోరుతున్నట్లు చెప్పారు. వేతనాలు పెంచకపోగా రోజురోజుకూ పని భారం పెంచుతున్నారని, రాజకీయ వేధింపులు తప్పడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో చేపట్టే నిరసనలో అంగన్వాడీలు, హెల్పర్లు తమ సెంటర్లు మూసివేసి పాల్గొనాలని పిలుపునిచ్చారు.

విస్తరిస్తున్న స్క్రబ్ టైఫస్

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. లార్వల్ మైట్స్- చిగ్గర్ల కాట్ల ద్వారా వ్యాపిస్తుందన్నారు. చిగ్గర్లు గ్రామీణ ప్రాంతాల్లో గడ్డి, మొక్కలు, చెత్త, మట్టిపై కనిపిస్తాయని, నల్లి కుట్టినట్లుగా చిన్న కాటు వల్ల గుర్తించలేకపోతున్నారని తెలిపారు. కుట్టిన 4 నుంచి 10 రోజుల తరువాత వ్యాధి లక్షణాలు బయటపడుతున్నాయన్నారు. జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, దద్దుర్లు, శరీరంపై నల్లటి మచ్చలు వచ్చే అవకాశం ఉందన్నారు. చిగ్గర్ కాటు వేసిన దగ్గర నల్లగా మారుతుందన్నారు. రోగులు సొంత వైద్యం చేసుకోకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. నల్లమచ్చ ఏర్పడి జ్వరం, ఇతర సమస్యలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఇప్పటికే ప్రకటించారు. ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. పంచాయతీలు, మున్సిపాల్టీల్లో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు.

నరసరావుపేటలో ఘనంగా సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పట్టణంలోని చర్చి ఆఫ్ క్రైస్ట్ ప్రాంగణంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా హాజరై పాస్టర్లకు బహుమతులు అందించారు.

బ్రహ్మానందపురం తండాలో ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఎపిఆర్‌జెసికి చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బ్రహ్మానందపురం తండాలో బుధవారం ఏడ్రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ డాక్టర్ నయీంభాను మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి యువత కీలకమని, వారు సేవా భావం కలిసి ఉండాలని చెప్పారు. ఎంఈఓ కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి శిబిరాలు విద్యార్థుల్లో సేవా భావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని అన్నారు. గ్రామంలో శుభ్రత, ఆరోగ్య అవగాహన, పర్యావరణ పరిరక్షణ, పిల్లలతో చదువు కార్యక్రమాలు వంటి సేవా కార్యక్రమాలు గ్రామ ప్రజలకు మంచి మార్పు తీసుకొస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి డాక్టర్ ఎస్‌కె మహమ్మద్‌బాష, హెచ్‌ఎం చంద్రశేఖర్, అంగన్వాడి టీచర్ హసీనా, స్థానికులు మల్లి నాయక్ పాల్గొన్నారు.

యువజనోత్సవాల విజేత జెకెసి

(మొదటి పేజీ తరువాయి)

నాటకాలు, చిత్రలేఖనం, క్విజ్ వంటి అనేక విభాగాల్లో విజేతలకు ప్రత్యేక అతిథిగా హాజరైన రియాలిటీ షో ఢీ డ్యాన్సర్ పండు మాస్టర్, ముఖ్యఅతిథిగా హాజరైన వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ కె.గంగాధర్‌రావు, విశిష్ట అతిథులు రెక్టార్ ఆర్.శివరాంప్రసాద్, రిజిస్ట్రార్ జి.సింహాచలం బహుమతులను ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా పండు మాస్టర్ మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలతో నిరంతర సాధన చేస్తూ అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులుగా కళాశాల రోజులను సద్వినియోగం చేసుకోవాలని, మంచి అవకాశాన్ని కోల్పోవద్దని చెప్పారు. విద్యా విషయక అంశాల్లో పరస్పరం ప్రోత్సహించుకోవాలన్నారు. ఐఐటి కళాశాలలో చదువుకున్న తాను డాన్స్, నటనపై మక్కువతో కళా రంగంలోకి ప్రవేశించానని తెలిపారు. ఈ సందర్భంగా ఇటుక మీద ఇటుక పెట్టి, నాది నక్కిలీసు గొలుసు.. పాటకు ఆయన చేసిన నృత్య ప్రదర్శన విద్యార్థులను కేరింతలు కొట్టించింది. అనంతరం వీసీ మాట్లాడుతూ విద్యార్థుల్లోని ఉత్సాహాన్ని చూసి తన కళాశాల రోజులను గుర్తు చేసుకున్నట్లు చెప్పారు. మూడ్రోజుల పోటీల వివరాలను యువజన ఉత్సవాల కో-ఆర్డినేటర్ ఎస్.మురళీమోహన్ వివరించారు. ఎఎస్‌డి ఆర్‌విఎస్ఎస్ రవికుమార్, పాలక మండల సభ్యులు కె.సుమంత్‌కుమార్, వర్సిటీ కాలేజీ ప్రిన్సిపాళ్లు కె.వీరయ్య, లింగరాజు, తేజోమూర్తి పాల్గొన్నారు.

పోటీల్లో తలబడుతున్న జట్లు..

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - పెదకూరపాడు

నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. మూడ్రోజులపాటు జరిగే ఈ పోటీలను టిడిపి జిల్లా కార్యదర్శి ఎ.రమేష్, మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ ఎంపిపి జి.బాబురావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ప్రసాదు, మద్దినేని వెంకట సత్యనారాయణ ప్రారంభించారు. పాఠశాల నిర్వాహకులు రాము పోటీలను పర్యవేక్షిస్తున్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - వినుకొండ : మండలంలోని చీకటిగలపాలెం కర్నూలు- గుంటూరు జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. నూజెండ్ల మండలం చెరుకుంపాలెం గ్రామానికి చెందిన ఈదర అచ్చిబాబు(42) వినకొండ నుండి చెరుకుంపాలెం ఆటోలో వెళుతుండగా శ్రీశైలం నుండి విజయవాడ వైపు వెళుతున్న టెంపో చీకటిగలపాలెం వద్ద ఎదురుగా వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో ఆటోలో ఉన్న బుచ్చిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న వినుకొండ పోలీసులు ఘటనా స్థలిని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. మృతునికి భార్య కోటేశ్వరమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మృతుడు అచ్చిబాబు (ఫైల్)

పోలీసు అధికారిపై తప్పుడు ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)

అపార్ట్మెంట్లో నివాసం ఉండే కన్నెగంటి అరుణ్‌బాబు తానే కొంత మంది రౌడీ మూకలను ఏర్పాటు చేసుకుని తన కారుని తానే ధ్వంసం చేయించుకున్నాడు. అనంతరం తుళ్లూరు సిఐ మాతంగి శ్రీనివాసరావు ఈ దాడి చేయించినట్లు పట్టాభిపురం పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. ఎస్పీ ఆదేశాలతో చేపట్టిన ప్రత్యేక దర్యాప్తులో అసలు విషయాలు వెలుగు చూడ్డంతో అరుణ్‌బాబు ప్రథమ నిందితుడుగా మరో 10 మందిని నిందితులుగా గుర్తించారు. వీరిలో ఐదుగురిని గతనెల 13న అరెస్టు చేయగా అరుణ్‌బాబుతోపాటు మిగతా వారి కోసం పోలీసులు గాలించారు. ఈ క్రమంలో బుధవారం విజయవాడ బస్టాండ్ వద్ద అరుణ్‌బాబుతో పాటు పొంగులూరి అన్వేష్, కారుకుట్ల సుధీర్‌కుమార్‌ను అరెస్టు చేశారు. మిగతావారినీ త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ చెప్పారు. ప్రథమ నిందితుడు అరుణ్‌బాబుపై వేర్వేరు పోలీస్‌స్టేషన్లో ఇప్పటికే 9 కేసులు నమోదయ్యాయని, అతని నేరచరిత్రపై ప్రత్యేక దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పలువురిని బ్లాక్ మెయిల్ చేసి అతను భారీగా సంపాదించాడని, అతని బాధితులు ఎవరైనా ఉంటే తమకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. అరుణ్‌బాబు పోలీస్ ఆఫీసర్ల వద్ద నుండి కూడా అక్రమంగా వసూళ్లకు పాల్పడ్డట్టు తమ దర్యాప్తులో తేలిందన్నారు. మీడియా ముసుగులో డబ్బులు తీసుకోవడం, దోపిడి చేయడం, బెదిరించడం, లోగోలను వేరే విధంగా వాడుకోవడం సరైన విధానం కాదన్నారు. బ్లాక్ మెయిల్ చేసే వారిపై నిఘా ఉంటుందని, వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఎఇబిఎస్‌పై చిప్స్ ఫార్మసీలో సదస్సు

ప్రజాశక్తి - గుంటూరు

ఆధార్ ఎనేబుల్డ్ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ ఎఇబిఎస్ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చిప్స్ ఫార్మసీ కాలేజీలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పిసిఐ వైస్ ప్రెసిడెంట్ జశుభాయి హీరాభాయ్ చౌదరి, పిసిఐ ఐటి చైర్మన్ డాక్టర్ పి.సత్యమూర్తి, పిసిఐ సిసి మెంబర్ డాక్టర్ ఎం.నిరంజన్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు అంశాలపై వివరించారు. విద్యాసంస్థల్లో పారదర్శకత, నాణ్యత పెంపుదల కోసం ఈ వ్యవస్థ కీలకమని చెప్పారు. ఫార్మసీ విద్యలో నాణ్యతను పెంపొందించేందుకు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఫార్మసీ కాలేజీల్లో ఫ్యాకల్టీ, విద్యార్థుల హాజరును నిజమైన, పారదర్శకమైన విధంగా పర్యవేక్షించేందుకు ఇది సహాయపడుతుందని చెప్పారు. అకడమిక్ ప్రామాణికతను బలోపేతం చేసి బాధ్యతాయుత వాతావరణాన్ని నెలకొల్పడానికి ఎఇబిఎఎస్ అవసరమన్నారు. ఎఇబిఎస్ ద్వారా ఫార్మసీ విద్యాసంస్థల్లో డిజిటల్ వ్యవస్థల వినియోగం మరింత బలపడుతుందన్నారు. హాజరు గణాంకాలు రియల్ టైమ్లో అందుబాటులో ఉండడం వల్ల తప్పుడు రికార్డులు, మానవ తప్పిదాలు తగ్గుతాయని, విద్యా నిబద్ధతను మెరుగుపరుస్తుందని అన్నారు. పిసిఐ తీసుకుంటున్న ఈ డిజిటల్ అడుగు నాణ్యత ఆధారిత విద్యా వ్యవస్థను నిర్మించడానికి కీలకమని చెప్పారు. ఫ్యాకల్టీ, విద్యార్థుల హాజరు డేటా స్వయంచాలకంగా నమోదు అవడం వల్ల అకడమిక్ నిర్వహణలో స్పష్టత, బాధ్యతాయుత వ్యవస్థ ఏర్పడుతుందన్నారు. ఎఇబిఎఎస్ అమలు కావడం విద్యా ప్రమాణాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర చెప్పారు. హాజరు నమోదు ప్రక్రియ పూర్తి పారదర్శకతతో, కచ్చితత్వంతో సాగుతుందని, ఫ్యాకల్టీ, విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన పెరుగుతాయని అన్నారు. డిజిటల్ సాంకేతికత ఆధారంగా నడిచే ఈ వ్యవస్థ విద్యా నాణ్యతకు కొత్త దిశను నిర్దేశిస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కె.వెంకటరమణ, డాక్టర్ ఎం.ప్రసాదరావు డాక్టర్ పి.శ్రీనివాస్‌బాబు, డాక్టర్ మూర్తి, డాక్టర్ అంకమ్మ చౌదరి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చే నెలలో చిప్స్ కళాశాలలో జరిగే అంతర్జాతీయ సదసు ఇన్నోవేటివ్ ఫార్మా -2026 బ్రోచర్‌ను అతిథుల ఆవిష్కరించారు.

గ్రావెల్ తవ్వుతున్న జెసిబి

గ్రావెల్ తవ్వకాలపై విజిలెన్స్ అధికారులు దాడి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో అనుమతి లేని గ్రావెల్ తవగ్రావెల్ తవ్వ కాలపై సమాచారం తెలుసుకున్న విజిలెన్స్ అధికారులు మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో దాళ్లు నిర్వహించి ఒక జెసిబిని సీజ్ చేశారు. సీజ్ చేసిన జెసిబి వాహనాన్ని రెవెన్యూ అధికారులు బుధవారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో అధిక ధరలు పొందవచ్చు

ప్రజా శజాశక్తి - ఫిరంగిపురం

ప్రకృతి వ్యవసాయంతోనే రైతులు మార్కెట్లలో అధిక ధరలు పొందవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ కె.రాజకుమారి అన్నారు. జిల్లాలో వ్యవసాయ ప్రక అతి సిబ్బందికి ఐదు రోజులు శిక్షణా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని హౌస్ గణేష్, 113 తాళ్లూరు గ్రామాల్లో ప్రక అతి వ్యవసాయ క్షేత్ర ప్రదర్శనకు విచ్చేసిన ఆమె రైతులు వేసిన ప్రక అతి వ్యవసాయ పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందరరేగా ఆమె రైతులతో మాట్లాడుతూ ప్రక అతి వ్యవసాయం ద్వారా రైతులు పండించిన పంటలకు అధిక దిగుబడులు సాధిస్తారని రసాయన పంటలతో రైతులకు సరైన పంటలు చేతికి రాక అప్పుల పాలవుతున్నారని దాదాపుగా రైతులు ప్రక అతి వ్యవసాయంపై ద అష్టి సారించాలని ఆమె తెలియజేశారు. కాటన్, వెజిటేబుల్స్, మిరప క్షేత్రాలను ప్రక అతి ఇతర అంతర్గత పంటలు రైతులు ప్రాజెక్టు మేనేజర్‌కు చూపించారు. రైతుల అంతర పంటల ద్వారా అదనపు పంటలతో పాటు పశుగ్రాసం పైన మూడు నుంచి ఐదువేల రూపాయల వరకు ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ ఉమాదేవి, డివిజన్ మాస్టర్ ట్రైనర్ చింతా వరప్రసాద్, మోడల్ మేకర్ ఇర్ల వెంకటేశ్వర్లు, ఎం.అన్నామణి, జిల్లా ప్రక అతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

1,864 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

కాకుమాను మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ లో భాగంగా ఐదు క్లస్టర్స్ లో బుధవారం వరకు1,864 మెట్రిక్ టన్నులు ధాన్యం ను కొనుగోలు చేయటం జరిగిందని మండల తహశీల్దార్ బి వెంకటస్వామి, మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలియజేశారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లో డబ్బులు రైతుల అకౌంట్ కి జమ చేయటం జరుగుతుంది కనుక రైతులు అందరూ సమీప కొనుగోలు కేంద్రం లో తేమ శాతం చెక్ చేసుకుని నాణ్యతా ప్రమాణలకు అనుగుణంగా 17 % ఉంటే షెడ్యూల్ జనరేట్ చేసి, తర్వాత ట్రక్ షీట్ జనరేట్ చేసి రైస్ మిల్ కి పంపించటం జరుగుతుందన్నారు. కావున రైతులు అందరూ ధాన్యం కొనుగోలు కేంద్రం లో రిజిస్ట్రేషన్ చేసుకొని, ప్రభుత్వం అందించే మద్దతు రేటు పొందాలని సూచించారు.

రెండు ఆలయాల్లో చోరీ.. హుండీలు పగులుగొట్టిన దొంగలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో ప్రసిద్ధి చెందిన రెండు ఆలయాల్లో చోరీ .హుండీలు కట్ చేసి నగదు దోచుకెళ్లిన దుండగులు .పట్టణంలోని శివాలయం , వేణుగోపాల స్వామి ఆలయం ల్లో బుధవారం అర్ధరాత్రి చోరీకి పాల్పడిన దుండగులు . రెండు ఆలయల్లో మూడు హుండీలను కటర్లతో కట్ చేసిన దుండగులు సుమారు ఒక లక్ష ముప్పై వేల రూపాయలు నగదును చోరీ చేశారు. పట్టణంలోని ఐదు లాంతర్ల సెంటర్లో ఉన్న శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి ఆలయం లో రెండు హుండీలు,అచ్చంపేట రోడ్ లో ఉన్న శ్రీ అన్నపూర? సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం లో ఒక హుండీని దుండగులు కట్టర్ కట్ చేసి నగదును అపహరించుకు పోయారు. విషయం తెలుసుకున్న దేవాదాయ శాఖ అధికారులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ సిఐ నాగమల్లేశ్వరావు సంఘటనా స్థలాన్ని సందర్శించి సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలించారు . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు దిగుతూ జారిపడి ఒకరు మృతి

ప్రజాశక్తి - రెంటచింతల

స్థానిక సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న యడ్లపల్లి సింగరయ్య(51) మంగళవారం సాయంత్రం రైలు దిగుతూ ప్రమాదవశాత్తు మ అతి చెందిన సంఘటన సత్తెనపల్లి రైల్వేస్టేషన్ లో జరిగింది. ఈయన ఫిరంగిపురం సెయింట్ పాల్స్ హైస్కూల్లో అటెండర్ గా పనిచేసి పదోన్నతి మీద రెంటచింతలలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలకి వచ్చి గత ఐదేళ్లుగా రికార్డు అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు. పాఠశాలలో విధులు ముగించుకుని ఫిరంగిపురం వెళ్లేందుకు రైలు ఎక్కి సత్తెనపల్లిలో రైలు దిగుతుండగా కింద పడిపోయాడు. సహచర ఉద్యోగులు ఆసుపత్రికి తరలించగా మ అతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈయనకు భార్య సంధ్యారాణి, ఇద్దరు సంతానం.. సహోద్యోగి మ అతి పట్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం ప్రకటించారు.. బుధవారం పాఠశాలకు సెలవు దినంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఫాదర్ గోవిందు బాలస్వామి, హెచ్ఎం దుర్గా ప్రసాద్, వి.శ్రీనివాసరావు,ప్రవీణ్ కుమార్, శేషసాయి, రాంబాబు, ఫాతిమామరెడ్డి,పాపారావు, శౌరయ్య, శ్రీనివాసరావు తదితరులున్నారు

పంట అవశేషాలను కాల్చకుండా నేలలు కలియదున్నాలి

మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

ప్రజాశక్తి - చేబ్రోలు

బుధవారం మండల కేంద్రమైన చేబ్రోలు గ్రామంలో పొలము పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో భాగంగా పంట అవశేషాలు కాల్చడం వలన కలిగే అనర్థాలు గురించి సమావేశం రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఈ ప్రియదర్శిని తెలిపారు . జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మా వారు విడుదల చేసిన పంట అవశేషాల యాజమాన్యం మరియు నేల ఆరోగ్య పరిరక్షణ కరపత్రాలను విడుదల చేశారు . సందరముగా సహాయవ్యవసాయ సంచాలకులు రామకోటేశ్వరి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ నేల సారాన్ని కాపాడాలంటే రైతులందరూ విధిగా పంట వ్యర్థాలను భూమిలో కలియదున్నాలని వివరించారు . ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం, లామ్, గుంటూరు, శాస్త్రవేత్త మాట్లాడుతూ,పంట అవశేషాలు కాల్చడం వలన భూమిలో ఉండవలసిన కార్బన్ శాతం తగ్గిపోతుందని అంతేకాకుండా నేలకి కావలిసిన పోషకాలు అందుబాటులో ఉండవనీ రైతులకు అవగాహన కల్పించారు . పంట అవశేషాలు నేలలో కలియదున్నె విధంగా రైతు సోదరులు ప్రణాళిక చేపట్టాలని కోరారు. వ్యవసాయ అధికారి పి ప్రియదర్శిని మాట్లాడుతూ రైతులందరికీ వరి ధాన్యాన్ని తక్కువ ధరకు బయటి మార్కెట్లో అమ్మ వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం మనోజ్ మాట్లాడుతూ మొక్కజన్న పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-నరసరావుపేట

శ్రీలక్ష్మి మృతదేహం

నరసరావుపేట పట్టణంలో పెద్ద చెరువులో వివాహిత బుధవారం బలవర్మనానికి పాల్పడ్డారు. స్థానికులు, 2వ పట్టణ పోలీసులకు అందించిన వివరాల ప్రకారం పెద్ద చెరువు లోని రాజీవ్ స్వగ అహంలో 34 ఏళ్ళ శ్రీలక్ష్మి మంగళవారం రాత్రి ఉరివే సుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు పాల్పడిన శ్రీలక్ష్మి కి ఇటీవల పట్టణ శివారులో షేక్ బాజీని హత్య చేసిన బాలసుబ్రమణ్యం భార్య కాగా హత్యకు సహకరించిన ాంబాయమ్మ కు కూతురు అవుతుంది. కన్నతల్లి, కట్టుకున్న భర్త హత్య కేసులో జైలు పాలు కావడంతో కొన్నాళ్లుగా శ్రీలక్ష్మి మానసికంగా క అంగిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. 2వ పట్టణ సిఐ ప్రభాకర్ వివరాలు సేకరించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రేపు విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 12వ తేదీన స్థానిక చిల్లపల్లి కల్యాణమండపం నందు ప్రతేక విద్యుత్ అదాలత్ నిర్వహించ పడుతుందని మంగళగిరి డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె సంజీవరావు బుధవారం తెలిపారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. ABC-CS/006/2015,
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABCCS, C/o Yadavalli Vari Satram, Beside Modern Theatre, Kothapeta, Guntur, Guntur(D), A.P.-522201. Ph : 0863-2958557, 9281029467

ఈ ప్రకటనలోని వారి తాలూకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి సొసైటీ నందు తనఖా పెట్టి, అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్తి తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా మా సొసైటీకి తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

Sl.No.	Applicant Name & Present Residence Address	Description of the Property
	Sri Kanteti Lakshmi Ramesh, GL No. 85283 S/o Kanteti Veera Raghavaiah Cell : 9441213679 / 7569292478	The property an extent of 214 Sq. yards of site along with RCC roofed Ground floor and pent house in first floor construction therein, in Demarcation No. 59/1, 59/4, Plot No's 39&40, nearest Door No. 25-19-151, New Door No.81-256/2, Revenue ward No.36, Asst No. 1021224617, situated at R-Agraharam, near Peekalavagu, Guntur 522003. Value : Rs.47.25 Lakhs

Guntur
Dt. 10/12/2025

Branch Manager
Sd/- DVS PAVAN KUMAR
Cell : 9281029467

IN THE COURT OF THE HON'BLE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION), NARSARAOPET
I.A. No. 233/2025 in O.S. No. 52/2025

Between :
Shaik Chandolu Dilshad
... Petitioner/ Plaintiff
And
1) Kalagotla Noorjahan
2) Kolagotla Raheem
....Respondents/ Defendants

పత్రికా ముఖంగా సమన్లు

పై నెంబరు దవాలో ఐ.ఎ. 233/2025 అండ్ ఓ.యస్.నెం. 52/2025లో రెస్పాండెంట్లు (2) / డిఫెండెంట్లు (2) అయిన మీకు నోటీసులు శ్రీ కోర్టుద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను, నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు జారీ చేయమని ఆర్డరు వేస్తూ ది. 15-12-2025 కి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల పై నెంబరుని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

వాయిదాతేది : 15-12-2025

Shaik Yusuf
Shaik Abdul Khadar Jilani,
Shaik Meeravali
S.Y. Hanuman Sai
పిటీషనరు/వాది తరపు న్యాయవాదులు
Cell No. 77025 22820, 7780305629.

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No.41/2022 in O.s.No.26/2019

(Transferred from the Principal Senior Civil Judge's Court, Machilipatnam)

Between:-
1. శింగంశెట్టి శ్రీరామ్ మూర్తి అనే మూర్తి(డైడ్)
2. శ్రీమతి శింగంశెట్టి సీతామహాలక్ష్మి మరియు ఇతరులు
...డి.హెచ్.ఆర్లు

మరియు

1. శ్రీ ఇందుగుల కృష్ణ అనే వంశీ, తండ్రి సత్య నారాయణ, డోర్‌నెం.26-8-1, నగరం పాలెం, గుంటూరు అర్బన్, గుంటూరు జిల్లా ...జె.డి.ఆర్

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున మీరు **ది.23-12-2025**వ తేదీ **ఉ.10.30ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని, హాజరు అయి, మీకు ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలియపరచుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది 23-12-2025

కొవ్వూరు
09-12-2025

దొండపాటి రంగారావు
డి.డి.వి. కృష్ణారావు
అడ్వకేట్స్, కొవ్వూరు

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.546/2024 ఇన్ ఓ.యస్.నెం.107/2024

బిట్వీన్:
కొండవీటి దేవ మిత్రా రాజా. ...పిటీషనరు/వాది
మరియు
మల్లంపాటి వీరా రెడ్డి వగైరాలు
....రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు,
1వ రెస్పాండెంటు/ప్రతివాది: మల్లంపాటి వీరా రెడ్డి, తండ్రి.రాఘవ రెడ్డి, నివాసం.డోర్ నెం.1-428, నార్త్ స్ట్రీట్,తాడికొండ (గ్రామం & మండలం), గుంటూరు జిల్లా.
2వ రెస్పాండెంటు/ప్రతివాది: మల్లంపాటి మదన్ మోహన్ రెడ్డి, తండ్రి.రాఘవ రెడ్డి, నివాసం డోర్ నెం.3-54/1, నార్త్ స్ట్రీట్, పాత సినిమా హాల్ సెంటర్, తాడికొండ (గ్రామం & మండలం), గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.546/2024 పిటీషనులో 1&2వ రెస్పాండెంట్లు /ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:19-12-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ॥గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:19-12-2024

సి.నరేంద్రబాబు,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,
బృందావన్ గార్డెన్స్, గుంటూరు.

దావాసమన్లు

మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం.107/2024

బిట్వీన్:
కొండవీటి దేవ మిత్రా రాజా ....వాది
మరియు
మల్లంపాటి వీరా రెడ్డి వగైరాలు ....ప్రతివాదులు
టు,
1వ ప్రతివాది: మల్లంపాటి వీరా రెడ్డి తండ్రి.రాఘవ రెడ్డి, నివాసం.డోర్ నెం.1-428, నార్త్ స్ట్రీట్, తాడికొండ (గ్రామం & మండలం), గుంటూరు జిల్లా,
2వ ప్రతివాది: మల్లంపాటి మదన్ మోహన్ రెడ్డి, తండ్రి.రాఘవ రెడ్డి, నివాసం డోర్ నెం.3-54/1, నార్త్ స్ట్రీట్,పాత సినిమా హాల్ సెంటర్, తాడికొండ (గ్రామం & మండలం) , గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో 1&2 వప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:19-12-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:19-12-2024

సి.నరేంద్రబాబు,
వాది తరపు అడ్వకేట్,
బృందావన్ గార్డెన్స్, గుంటూరు.

పరిశ్రమల ఏర్పాటు దరఖాస్తులను పెండింగ్ పెట్టొద్దు

ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్త రావాలి : పల్నాడు జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్త తయారయ్యే దిశగా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల అన్నారు. జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా ఆమె అధ్యక్షతన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో పరిశ్రమలకు చెందిన వివిధ రకాల రాయితీలకు 96 క్లెయిమ్‌లకుగాను 95 క్లెయిమ్స్ ఆమోదం పొందాయని, రూ.8.68 కోట్ల రుణాలు మంజూరు చేశామని తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతుల కోసం దరఖాస్తు చేసిన దరఖాస్తులను ఎస్ఎల్ఎ సమయం వరకు వేచి ఉండకుండా త్వరితగతిన మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం, ఆర్ఎఎంపి పథకం ద్వారా 9 రకాల భాగాలను జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కార్యక్రమాలను నిర్వహించాలని, పిఎంఇజిపి పథకం ద్వారా పరిశ్రమలు నెలకొల్పడానికి వచ్చిన దరఖాస్తులను బ్యాంకులకు త్వరితగతిన పంపించాలని జిల్లా పరిశ్రమల అధికారినిఆదేశించారు. పీఎం విశ్వకర్మ పథకంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తుదారులకు బ్యాంకులు త్వరితగతిన లోన్ మంజూరు చేయాల్సిఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా ప్రతి కుటుంబంలో ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగడానికి కార్యాచరణ రూపొందించాలని డిఆర్‌డిఎ, మెప్మా పీడీలు, మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ ఝాన్సీరాణి, జిల్లా ఉద్యాన అధికారి వెంకట్రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీ, నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జస్వంత్‌రావు, ఎపిఐఐసి అధికారి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్ల

ఘనంగా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఫౌండేషన్ డే

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం విజయపురిసౌత్‌లో ముక్త్యాలరాజా విగ్రహానికి కూటమి నేతలు, ప్రాజెక్ట్ అధికారులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. డిఇ శ్రీకాంత్ మాట్లాడుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ముక్త్యాలరాజా మూల పురుషుడని, ఆయన కృషి లేకపోతే నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం సాధ్యమయ్యేది కాదని అన్నారు. ఆనాడు ఖోస్లా కమిటీకి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించి, ప్రాజెక్టు రూపకల్పనలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. కార్యక్రమంలో డిఇ మురళీధర్, టిడిపి విజయపురిసౌత్ అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు చౌదరి, జనసేన అధ్యక్షులు రాహుల్, ఎ.కోటయ్య, బి.చంద్రశేఖర్, ఎం.అప్పలరాజు, వెంకటేశ్వర్లు, జి.ధనుంజయరావు, మస్తాన్, కె.రాజు, సిహెచ్ అప్పలరాజు పాల్గొన్నారు.

పలువురికి షోకాజుల జారీకి ఫుడ్ కమిషన్ సభ్యుని ఆదేశాలు

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో బుధవారం తనిఖీలు చేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇ.లక్ష్మీరెడ్డి పలువురికి షోకాజులు జారీ చేశారు. మండలంలోని నరసింగపాడు గ్రామంలో రెండు అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు అందుతున్నదీ లేనిదీ ఫోన్ చేసి అడిగారు. కేంద్రంలో కోడిగుడ్లు ఉండాల్సినదానికంటే తక్కువగా ఉన్నాయంటూ అంగన్వాడీ టీచర్లు బి.సత్యవతి, బి.కృష్ణవేణి, సూపర్‌వైజర్ రమీజున్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఐసిడిఎస్ పీడీ ఉషారాణిని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి భోజనాన్ని పాఠశాలలో కాకుండా పక్కన వండుతున్నారని హెచ్ఎం బి.శివకుమారికి షోకాజులివ్వాలని డిప్యూటీ డిఈఓ ఏసుబాబును ఆదేశించారు. నకరికల్లులోని వంగా వెంకటరెడ్డి జెడ్‌పి పాఠశాల, దేచవరం మోడల్ స్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి ఎంవీ ప్రసాద్, సిడిపిఒ శ్రీలత, జిసిడిఒ డి.రేవతి, తహశీల్దార్ పుల్లారావు, డిప్యూటీ తహశీల్దార్ కొండారెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న లక్ష్మీరెడ్డి, ఐసిడిఎస్ పీడీ ఉషారాణి

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కాలేజీ యాజమాన్యం

20 మంది వాగ్దేవి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అవేరిక్సిస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ టిపిఒ పుష్ప ఆధర్యంలో తమ కాలేజీలో బుధవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 20 మంది ఉద్యోగాలు సాధించారని నరసరావుపేటలోని వాగ్దేవి డిగ్రీ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు. వెంకట అవినాష్, ఎన్.పి.చందన ఎంపిక చేపట్టగా 200 మంది హాజరయ్యారని, వీరిలో 20 మంది డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులు బిసినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని చెప్పారు. వీరికి రూ.5 నుండి రూ.7 లక్షల వార్షిక వేతనం అందుతుందని కళాశాల సెక్రటరీ - కరెస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. తమ విద్యార్థులకు 100 శాతం ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంలో తాము పని చేస్తున్నామన్నారు. ఎంపికైన వారిని కాలేజీ ఛైర్మన్ కట్ల రామకోటేశ్వరరావు, డైరెక్టర్లు ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూధా సురేష్‌బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు అభినందించారు.

నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యం కొనుగోలు : పల్నాడు డిఎఒ

ప్రజాశక్తి - నకరికల్లు : నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని రైతుసేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తారని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి జగ్గారావు అన్నారు. మండలంలోని నరసింగపాడు, గుండ్లపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ-క్రాప్‌లో వరిసాగు వివరాలను నమోదు చేసిన రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. రైతుసేవ కేంద్రాల సిబ్బంది, జిడిసిఎంఎస్ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటారని చెప్పారు. అనంతరం గ్రామంలో బోర్ల కింద పెంచుతున్న నారుమడులను పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి దేవదాస్, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ ముస్తఫా, జి.సునీల్, వై.ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గోల్డ్‌లోన్ బాధిత రైతుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని దొడ్లేరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో బంగారాన్ని తనఖా పెట్టిన వారు బ్యాంకు సిబ్బంది చేతివాటం వల్ల బంగారాన్ని కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ అంశంలో బాధిత రైతులంతా రెండున్నరేళ్లపాటు సమిష్టిగా పోరాడి నష్టపరిహారం సాధించడంపై వారికి ప్రజాసంఘాల తరుపున కౌలురైతు సంఘం జిల్లా నాయకులు టి.హనుమంతరావు అభినందనలు తెలిపారు. ఈ మేరకు క్రోసూరులో ఆయన బుధవారం మాట్లాడుతూ 500 మంది ఖాతాదారులు బంగారం కోల్పోగా మొదటి దశలో 370 మందికి వడ్డీ సహా రూ.రెండున్నర కోట్లు చెల్లించారని, 120 మందికి సరైన ఆధారాలు లేకపోవడం వలన నష్టపరిహారం ఇవ్వడం సాధ్యం కాదంటూ బ్యాంకు అధికారులు చెప్పారని అన్నారు. అయితే ప్రజాసంఘాల మద్దతుతో వారంతా రెండున్నరేళ్లపాటు బహుముఖ రూపాల్లో ఉద్యమించారని, ఈ నేపథ్యంలో మొత్తం 474 మంది రైతులకు రూ.3.50 కోట్ల నష్టపరిహారం దక్కిందని తెలిపారు. ఐక్యంగా పోరాడితే ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందనేదానికి ఇది నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా దొడ్లేరు గోల్డ్‌లోన్ బాధిత రైతుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4.30 గంటలకు స్థానిక షాదీఖానాలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తామని, రైతులు, ప్రజలు పాల్గొనాలని హనుమంత రావుతోపాటు షేక్ శిలార్సా, ఈశ్వర్‌రెడ్డి, దగ్గు నటరాజు కోరారు. ఈ మేరకు కరపత్రాన్ని ఆవిష్కరించారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు, కమిటీ సభ్యులు

ట్రోఫీని అందుకుంటున్న ధనలక్ష్మి కాలేజీ జట్టు

బాస్కెట్‌బాల్ పోటీల్లో విజేతగా ధనలక్ష్మి వ్యాయామ కళాశాల జట్టు

ప్రజాశక్తి-ఈపూరు

అంతర్ కళాశాలల పురుషుల బాస్కెట్ బాల్ పోటీల్లో ఎ.ముప్పాళ్లలోని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల జట్టు ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు బుధవారం తెలిపారు. ఈనెల 8, 9వ తేదీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎస్‌ఆర్‌ఎస్ ఇంజినీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్ కళాశాల బాస్కెట్‌బాల్ పోటీల్లో ఏడు జట్లు పాల్గొనగా తమ కాలేజీ జట్టు విజయం సాధించిందన్నారు. జట్టును కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, సిహెచ్ అరవింద్, సాయిప్రసాద్, ఎం.దాసు అభినందించారు.

త్వైక్వాండోలో హనుమా నాయక్‌కు స్వర్ణం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : 23వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ -2025లో త్వైక్వాండో క్యోరుగి 63 కిలోల విభాగంలో నరసరావుపేట ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి రమావత్ హనుమా నాయక్ బంగారు పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్.సుధీర్ బుధవారం తెలిపారు. ఈనెల 7న గుంటూరులోని ఎన్‌టిఆర్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో రమావత్ హనుమా నాయక్ పతకాన్ని సాధించినట్లు చెప్పారు. హనుమా నాయక్‌ను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, జాయింట్ సెక్రెటరీ వుటుకూరి అప్పారావు, పాలకవర్గ సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాససాయి, పీడీ డాక్టర్ యక్కల మధుసూదనరావు, అధ్యాపకులు అభినందించారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌ను మినహాయించాలి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌ను మినహాయించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ మధుబాబుకు వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కాశీంపీరా, కార్యదర్శి షేక్ జమాల్ మాట్లాడుతూ టెట్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేయాలని, విద్య హక్కు చట్టానికి తగు సవరణలు చేయాలని కోరారు. సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులంతా రెండేళ్లలోపు టెట్ తప్పనిసరిగా పాస్ కాకుంటే సర్వీసు నుండి తొలగించాలనే తీర్పుతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మంది భవితవ్యం ప్రమాదంలో పడుతుందన్నారు. వీరంతా డిఎస్సీ ద్వారా శిక్షణ పొందిన ఉపాధ్యాయులేనని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎంవి.సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి జి.ప్రసాదరావు, నాయకులు డి.సాయిబాబా, డి.శ్రీనివాసరావు, షేక్.ఫిరోజ్ బాషా, పి.నాగేశ్వరరావు, కెవిఎస్.ప్రసాద్, సిహెచ్. ఆనంద్ కుమార్, వై.రాజశేఖర్, ఎన్.హనుమంతరావు, పి.శివశంకర్ పాల్గొన్నారు.

సిఐటియు జాతీయ మహాసభ జయప్రదం కోసం విస్తృత ప్రచారం

మహాసభ జయప్రదం కోసం నిధి వసూలు చేస్తున్న రాష్ట్ర నాయకులు

గుంటూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ, ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు నాయకులు విస్త త ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారి వెంట రైతులను, కౌలు రైతులను, కార్మికులను కలుస్తూ, సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయడానికి కలిసి రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను, కార్మికులను మోసం చేసే విధంగా చట్టాలు తీసుకువస్తుందని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ మోడీ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. పారిశ్రామిక రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రైవేట్ బడా కంపెనీలకు అనుమతులు ఇస్తూ కార్మిక వర్గాన్ని విఛిన్నం చేస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించకుండా, ఎరువులు, పురుగు మందులు రైతులకు అందుబాటులోకి తేకుండా వ్యవసాయ రంగాన్ని నీరుగార్చే విధంగా చట్టాలు చేయడం దుర్మార్గమన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల పొట్ట కొట్టే విధంగా కార్మిక వ్యతిరేక చట్టాలు చేయడం సరైన పద్ధతి కాదని, లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, అమ్మిశెట్టి రంగారావు, బొడ్డు సంజీవరావు, బొడ్డు మోహనరావు, కాజా కాశీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల కోసం పోరాడాలి

ప్రజాశక్తి-గుంటూరు

కనీస వేతనాల కోసం కార్మికులు పోరాడాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ అన్నారు. గుంటూరు జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా కమిటీ సమావేశంలో చందోలు రామారావు అధ్యక్షతన పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతుంటే కార్మికుల రోజువారీ వేతనం రూ.178లు ప్రకటించటం దుర్మార్గం అన్నారు. 8 గంటల పనివిధానాన్ని 13 గంటలకు పెంచారన్నారు. ఈ విధా నాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి చింతల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా పంచాయతీ కార్మికుల జీవితాల్లో మార్పు రావట్లేదన్నారు. అనేక పంచాయతీల్లో తొమ్మిది నెలల నుండి నుండి సంవత్సరం జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. చెప్పులు, కొబ్బరినూనె, యూనిఫాం, గ్లౌజులు సంవత్సరాల తరబడి ఇవ్వకుండా కార్మికుల ఆరోగ్యంతో ఆటాకుంటున్నారన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు రూ.10వేలు తక్కువ కాకుండా జీతాలు పెంచుతూ ఈ ఏడాది జులై 20న జిఒ జారీ చేసినా అమలు కావట్లేదన్నారు. కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సదుపాయం కల్పించాలని, చట్టబద్ధమైన సెలవులు ఇచ్చి, ప్రమాద బీమా రూ.20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు అఖిల భారత మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పిల్లి మేనకరావు, సిహెచ్.వెంకటేశ్వరమ్మ, నూతక్కి వీరయ్య, పి.అంజమ్మ, ఎం.మస్తానమ్మ, కె.బాబు తదితరులు పాల్గొన్నారు.

చలో విశాఖ పోస్టర్ను ఆవిష్కరించిన సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

సిఐటియు జాతీయమహాసభ పోస్టర్‌ను మంగళగిరి సిఐటియు కార్యాలయంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ చెంగయ్య, వ సిఐటియు సీనియర్ నాయకులు జె వి రాఘవులు, వివి జవహర్లాల్, బి వెంకటేశ్వర్లు, ఎం బాలాజీ, యూనియన్ నాయకులు శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

పెనుమాక జెడ్పీ విద్యార్థులతో నాసా శాస్త్రవేత్త మాటామంతి

ప్రజాశక్తి- తాడేపల్లి

నాసా శాస్త్రవేత్త హెన్రీ థ్రూప్‌తో మంగళవారం పెనుమాక వందేమాతరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్లో మాట్లాడారు. ఈ అవకాశం లభించినందుకు విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. జాతీయ ఏరోనాటిక్స్ మరియు స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) సీనియర్ ఖగోళ శాస్త్రవేత్త డాక్టర్ హెన్రీ థ్రూప్ వర్చువల్‌గా మాట్లాడారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పి నివృత్తి చేశారు. ముఖ్యంగా మార్స్ గ్రహం పై జీవజలం, సౌర కుటుంబం, అంతరిక్షం తదితర అనేక ఆసక్తికరమైన స్పేస్, సైన్స్‌కు సంబంధించిన విషయాలపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. పెనుమాక పాఠశాల విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, ఎంతో సంతోషకరమైందని ఉపాధ్యాయులు పి హరికృష్ణ చెప్పారు. మూడు నెలల క్రితం ఈ శాస్త్రవేత్తలు ఆన్లైన్లో సంప్రదించగా విద్యార్థులతో మాట్లాడటానికి అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు. దక్షిణ అమెరికా ఖండమైన" చిలీ"లో ప్రస్తుతం ఆయన పరిశోధనలు చేస్తున్నట్లు వెల్లడించారు.

జీతాల చెల్లింపులో జాప్యంపై పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు

పెండింగ్ జీతాల చెల్లింపులో జాప్యంపై పారిశుధ్య కార్మికులు బుధవారం పని విరామ సమయంలో తుళ్లూరులో నిరసన తెలిపారు.రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం రవి కార్మికుల నిరసనలో పాల్గొని మాట్లాడారు. రాజధాని పారిశుధ్య కార్మికుల పెండింగ్ జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు.10 వ తేదీ వచ్చినా గత నెల జీతాన్ని రాజధాని పారిశుధ్య కార్మికులకు ఏజెన్సీ నిర్వాహకులు ఇంకా చెల్లించలేదని అన్నారు. దీంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని చెప్పారు. రాజధాని గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పరుస్తు పర్యావరణాన్ని కాపాడుతున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్ ఉన్న జీతాన్ని వెంటనే చెల్లించాలని రవి డిమాండ్ చేశారు.రాజధాని అభివృద్ధి పనులు వేగవంతమైన నేపథ్యంలో పారిశుధ్య కార్మికులకు పని భారం పెరిగి అనారోగ్యాలు పాలవుతున్నారని అన్నారు. పారిశుధ్య

కార్మికుల సంఖ్యను పెంచే విషయంలో అధికారులు మీన మేషాలు లెక్కించడం ఆపి కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. కార్మికుల జీతాల చెల్లింపు విషయంలో ఏజెన్సీ నిర్లక్ష్య వైఖరి మార్చుకోవాలని అన్నారు.కార్మికులకు పిఎఫ్ ఏ నెల కానెల కార్మికుల ఖాతాలలో జమ చేయాలని అన్నారు.

ఘనంగా కొడాలి వీరయ్య చౌదరి సంస్మరణ సభ

ప్రజాశక్తి - తెనాలి

విలువలతో కూడిన రాజకీయాలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొడాలి వీరయ్య చిరునామాగా నిలిచారని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం డాక్టర్ కొడాలి వీరయ్య సంస్మరణ సభ కుటుంబ సభ్యులు స్థానిక బోస్ రోడ్డులోని ఇండియన్ మేడికల్ అసోసియేషన్ హాలులో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీతో పాటు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొడాలి వీరయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పురపాలక సంఘ పరిధిలోని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వేమూరు శాసనసభ్యులుగా నియోజకవర్గ అభివృద్ధికి డాక్టర్ వీరయ్య ఎంతో కృషి చేశారని కొని యాడారు. ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ డాక్టర్ వీరయ్య పేరిట ట్రస్ట్ ను ఏర్పాటు చేసి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, నిర్వాహకులు వాసిరెడ్డి ప్రియ బాంధవిని అభినందించారు. డాక్టర్ వీరయ్యతో తనకున్న అనుబంధాన్ని మహిళా కమిషన్ రాష్ట్ర మాజీ చైర్ పర్సన్ రాజకుమారి పంచుకున్నారు. కార్యక్రమంలో నన్నపనేని సుధాకర్, అప్పసాని రాజేష్, మైనేని రత్న ప్రసాద్, జొన్నలగడ్డ విజయ్ బాబు, సిహెచ్ రాఘవరావు, టి శివారెడ్డి, జె అంకినీడు వి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, కల్లూరి రమేష్ పాల్గొన్నారు.

రేపు నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు వర్ధంతి సభ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సిపిఎం నేత, మాజీ శాసనసభ్యులు నిమ్మగడ్డ రామ్మోహన్ రావు 17 వ వర్ధంతిని డిసెంబర్ 12వ తేదీ ఉదయం 11 గంటలకు ఆయన స్వగ్రామమైన కృష్ణాయపాలెంలో సిపిఎం రాజధాని కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లుగా సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి తెలిపారు. నిమ్మగడ్డ రామ్మోహనరావు, మంగళగిరి సమితి ప్రెసిడెంట్‌గా, మండల అధ్యక్షులుగా, మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నియోజ కవర్గ అభివృద్ధికి చేసిన కృషిని నియోజకవర్గ ప్రజలు ఇప్పటికీ ఎవరూ మర్చిపోలేరని అన్నారు. ఎర్ర జెండా ముద్దుబిడ్డ నిమ్మ గడ్డ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సిపిఎం కృషి చేస్తు ందని తెలిపారు. 12న కృష్ణాయపాలెంలో జరిగే నిమ్మగడ్డ రామ్మోహన్ రావు వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం శ్రేణులు, నిమ్మగడ్డ రామ్మోహన్ రావు అభిమానులు పాల్గొనవలసిందిగా రవి విజ్ఞప్తి చేశారు.



ఎమ్మెల్యే నరేంద్రకు వినతి పత్రం అందిస్తున్న నన్నపనేని శివాజీ తదితరులు

ఇంళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రజా దర్బార్ నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ ఎమ్మెల్యే నరేంద్రకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకొని నివాస ఉంటున్న సుందరయ్య కాలనీ, స్వర్ణపురి కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, వడ్డెర కాలనీ, ఎస్టీ కాలనీ తదితర కాలనీలలో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, ఇండ్ల స్థలం లేని వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కాలనీలలో రోడ్లు డ్రైనేజీ మాలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు అందరికీ పట్టాలు ఇస్తామని, రోడ్లు, డ్రైనేజీ , తాగునీరు మాలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తలకు అధునాతన సెల్ ఫోన్లను అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ , సిపిఎం నాయకులు బురదగుంట సాంబయ్య,కె. సత్యనారాయణ,కె.రాఘవయ్య,ఏ.నాగేశ్వరరావు, సుందరయ్య కాలనీవాసులు పాల్గొన్నారు.

అక్రమణ ఫిర్యాదుపై తహశీల్దార్ విచారణ

ప్రజాశక్తి - తెనాలి

స్థలం ఆక్రమణకు గురైందన్న ఫిర్యాదుపై తహశీల్దార్ కెవి గోపాలక ష? విచారించారు. స్థానిక సుందరయ్య నగర్ లో స్థలం ఆక్రమించి అనధికార నిర్మాణాలు చేపట్టారని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో ఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. స్థలం వివరాలు తెలుసుకున్నారు. అక్కడి స్థానికులతో మాట్లాడారు. రికార్డ్ పరిశీలించి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం సహించబోమని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

అందుకూరులో "ప్రజల వద్దకు ప్రవీణ్"

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని అందుకూరులో ప్రజల వద్దకు ప్రవీణ్ : 100 రోజులు - 100 గ్రామాలు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ బుధవారం నిర్వహించారు. అందుకూరు గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థుల సమస్యలను స్వయంగా విని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వి వి నాగరాజు, ఎండిఓ రవి కుమార్ , మండల అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు కాంద్రు కాశయ్య మన్నెం శ్రీనివాసరావు, అనుముల వెంకట్రామిరెడ్డి, హస్సాను, షేక్ మస్తాన్, చిలక రవి, దుద్దుల యోహాను, నలజాల కోటేశ్వరరావు, అందుకూరు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావుకు అభినందన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

విజయవాడ గొల్లపూడిలో ఆంధ్రప్రదేశ్ భట్రాజు వెలేఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సరికొండ వెంకటేశ్వరరాజు ప్రమాణస్వీకార మహెూత్సవ కార్యక్రమంలో సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మి నారాయణ పాల్గన్నారు ఈ సందఠరేగా సరికొండ వెంకటేశ్వర రాజుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు . వెంటేశ్వర రాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గి మండలంలో 72వేల సంతకాల సేకరణ

ప్రజాశక్తి - దుర్గి

వైఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యకులు వైఎస్ జగన్మోహన్డ్ గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రజా ఉద్యమం - కోటి సంతకాల సేకరణలో భాగంగా మాచర్ల నియోజకవర్గంలో ప్రజల నుండి సేకరించిన "72452" సంతకాల పత్రల వాహనాన్ని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయానికి పంపించేందుకు జెండా ఊపి ప్రారంభించిన పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమానికి నియోజకవర్గం లోని వై.యస్.ఆర్.సి.పి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా, వినుకొండ నియోజకవర్గంలో సేకరించిన 63 వేల పైచిలుకు సంతకాల పత్రాలు ఈరోజు నిర్వహించిన భారీ ర్యాలీ ద్వారా ఘనంగా సమర్పించబడ్డాయి. ఈ సందఠరేగా మీడియాతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఆమోదం పొందగా వాటిలో ఏడు కాలేజీలు నిర్మాణం పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. చేస్తున్నదని శ్రీ బల్లా బ్రహ్మనాయుడు గారు పేర్కొన్నారు.

ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర నైపుణ్యాభివ అద్ధి, ఉపాధి కల్పనా సంస్థ, స్కిల్ డెవలప్మెంట్, సీడాప్, డీఆర్డీఏ సంయుక్త ఆధ్వర్యంలో క్లయిమ్స్ కోఆర్డినేటర్ (లాజిస్టిక్స్), సిఆర్ఎం , కంప్యుటర్, స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సుల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను, ఉద్యోగావకాశాలను గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసు కోవాలని ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ రాజు తెలిపారు. శిక్షణలో ఉచిత భోజనం,వసతి కల్పించడంతో పాటు సర్టిఫికెట్స్ అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 96669 47527, 6303019459 నందు సంప్రదించాలన్నారు.

నరసరావుపేట, క్రోసూలో ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు

కోటి సంతకాల సేకరణ విజయవంతం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి రాష్ట్ర వాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ విజయవంతమైందని టిడిపి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ అట్టర్ ప్లాప్ అయ్యిందని వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ప్రారంభించిన కోటి సంతకాల సేకరణలో భాగంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నరసరావుపేట నియోజకవర్గ ప్రజల నుంచి సేకరించిన 62,500 వినతి పత్రాలతో బుధవారం నరసరావుపేటలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సంతకాలు చేసిన వినతి పత్రాలను పల్నాడు జిల్లా వైసిపి కార్యాలయం నుంచి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి తరలిస్తామని అన్నారు. పూనూరు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేద, మధ్య తరగతి కుటుంబాలు నష్టపోతాయన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా సేకరించిన సంతకాల ప్రతుల్ని జిల్లా కేంద్రానికి పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు, వైయస్ఆర్సీపీ శ్రేణులు పంపారు. పెదకూరపాడు నియోజకవర్గం నుండి సేకరించిన సంతకాలు జిల్లా ఆఫీస్ కి పంపుతున్నామని మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు తెలిపారు. బుధవారం పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో శంకరరావు మాట్లాడారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు తో పాటు సీనియర్ నాయకులు పక్కల సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు వెలది అప్పారావు, చిలక చంద్రయ్య, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరెడ్డి, జ్వాలా నరసింహారావు, పాశం శ్రీనివాసరెడ్డి, అనుముల కోటిరెడ్డి, జడ్పీటీసీ జమీలా గఫూర్, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లి నివారణకు సమగ్ర సస్యరక్షణ చేపట్టాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

నల్లి నివారణకు మిరపలో రైతులందరూ సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్త బి నాగిరెడ్డి కోరారు. బుధవారం పెదకూరపాడులో మిరప పొలాలను ఉద్యాన పరిశోధన స్థానం లాంఫామ్ కీటక శాస్త్రవేత్త బి. నాగేంద్ర రెడ్డి, పెదకూరపాడు ఉద్యాన అధికారి యన్.సురేష్, వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య పరిశీలించారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో మిరప రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందఠరేగా నాగిరెడ్డి మాట్లాడుతూ వైరస్ తెగుళ్ల మరియు నల్ల తామర పురుగు నివారణ కొరకు నివారణ చర్యలను పాటించాలని తెలియజేశారు. నల్ల తామర పురుగు నివారణకు భూమిలో పదును చూసుకొని ఎకరానికి 200 కేజీల వేపచెక్కను వేసుకోవాలన్నారు. జీవన ఎరువులతో పాటు సిఫారసు చేయబడిన రసాయనిక ఎరువులను తగిన మోతాదులో వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య గ్రామ ఉద్యాన, వ్యవసాయ సహాయకులు మరియు మిరప రైతులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయాధికారులు

రెవెన్యూ సేవలు ప్రజలకు చేరువ చేస్తున్న ప్రభుత్వం : చీఫ్ విప్ జీవి

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలోని చిన్న సన్న కారు రైతులకు ప్రయోజనం కలిగే విధంగా 10 లక్షలు లోపు వారసత్వ ఆస్తి రిజిస్ట్రేషన్ కేవలం రూ.100 కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఆర్డీవో కే మధులత అధ్యక్షతన బుధవారం జరిగిన రెవెన్యూ సమీక్ష సమావేశానికి చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఏపీని భూ వివాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. భూములు రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే జాప్యం లేకుండా ఆటోమేటిక్గా ముటేషన్ పూర్తి చేయాలని, పట్టాదారు పాస్ పుస్తకాలు, ఇతర సేవలకు ప్రజలను కార్యాలు చుట్టూ తిప్పుకోకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు సమావేశంలో ప్రజా ప్రతినిధులు, తహశీల్దార్లు, కూటమి నాయకులు, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేవాలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంత్రి ఆనం రామనారాయణను కోరవారు.ం బుధవారం ఆయన మంత్రిని క్యాంపు కార్యాలయంలో కలిశారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వర స్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని మంత్రిని కోరారు. ఈ అభ్యర్థనలకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కోటప్పకొండ మహా శివరాత్రి ఉత్సవాలతో పాటు ఎమ్మెల్యే ప్రతిపాదించిన దేవాల యాలకు తప్పనిసరిగా నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

సురభి పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - వినుకొండ

మండలం జాలలపాలెం కు చెందిన సురభి వెంకటేశ్వరు పై దాడి చేసిన సుబ్బారావు అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల నాయకులు బుధవారం డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న సురభి వెంకటేశ్వర్లను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిడిఎం సీనియర్ నాయకులు వై.వెంకటేశ్వరరావు ,నాయకులు వి. కోట నాయక్, పీడియం జిల్లా అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, కార్యదర్శి రామకృష్ణ, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో భూమికి ఆరోగ్యం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ప్రకృతి వ్యవసాయంతోనే భూమికి ఆరోగ్యం అని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి అన్నారు. రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా ఐసీఆర్పీలు, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్స్, జిల్లా మోడల్ మేకింగ్ ట్రైనర్స్ బృందాలకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మాదల గ్రామంలోని గోగినేని కోటేశ్వరరావు గోశాల బుధవారం సందర్శించారు. అమలకుమారి, స్టేట్ రిసోర్స్ పర్సన్ రామచంద్రన్, సత్తెనపల్లి డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి రవిబాబు పరిశీలించారు. రామచంద్రన్ , అమల కుమారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్ట్ మేనేజర్ ప్రేమ్రాజ్,ఎన్ఎఫ్ఏలు సైదయ్య, సౌజన్య, నంద కుమార్, ఏఈఓ శేషు బాబు,వివిఏ పిలీప్,మాస్టర్ ట్రైనర్స్, ప్రకృతి వ్యవసాయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ కార్యాలయ మార్పుపై ఎమ్మెల్యేకు వినతిపత్రం

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు ఐసిడిఎస్ కార్యాలయాన్ని ప్రస్తుతం ఉన్న 75 తాళ్లూరు నుంచి క్రోసూరు మండల కేంద్రానికి మార్చి, అక్కడే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్కి పౌర మానవ హక్కుల స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కార్యదర్శి చిర్రా రాజేష్ కుమార్ బుధవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ కన్స్యూమర్ స్టేట్ వైస్ చైర్మన్ రాంబాబు పాల్గొన్నారు.

దాసును సన్మానించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్

ప్రజాశక్తి - క్రోసూరు

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం క్రోసూరు కి చెందిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానరబ్ల్ చైర్మన్ సేవారత్న గార్లపాటి దాసును తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా కల్లూరులో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి దాసు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఫౌండర్ డాక్టర్ ఎనుముల రుక్మిణి. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ ప్రెసిడెంట్ డాక్టర్ తేళ్లూరి చిన్నయేసు. గార్లపాటి దాసును శాలువాతో సన్మానించి మో మెంట్ అందించినారు. ఈ కార్యక్రమంలో నన్నేపాగ ప్రశాంతి. లిల్లీ టీచర్ తానంకి చార్లెస్. నల్లమోతు రామారావు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక పెన్షనర్స్ హాల్లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మాచర్ల మండల తహశీల్దార్ కిరణ్ కుమార్, మాచర్ల సబ్ ట్రెజరీ ఆఫీసర్ శ్రీ రాము నాయక్ మరియు స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ ఎం సతీష్ కుమార్ వారి సందేశాలలో క్రిస్మస్ గొప్పతనాన్ని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ ఎస్.కె.ర్బని, గాదె రామకృష్ణరావు, జక్కిరెడ్డి మర్రెడ్డి అందుగుల చంద్రయ్య గాదే కిరీటి రెడ్డి, లక్ష్మయ్య ముత్యాల పాపిరెడ్డి ఏసు పాదం, గాలిబ్ సాహెబ్, గౌస్ మొహిద్దీన్ రాయపరెడ్డి మొదలైన వారు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఐక్య సెమీ క్రిస్మస్ వేడుకను మండల ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరై కొవ్వొత్తుల ఆరాధన అనంతరం క్రిస్మస్ కేక్ను కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఎంఎస్ఎంఈ అభివ అద్ధి బోర్డు డైరెక్టర్ ఆర్ జగ్గారావు,రెవ. జాన్ మోజేష్,రెవ. ఆశీర్వాదం, రెవ. ఇశ్రాయేలు, ఎస్సీ సెల్ నాయకులు మీసాల ప్రసాద్, ఎన్ మోషే, మాజీ ఎంపీపీ బల్లా వెంకట కోటయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ముఖ్యం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

విద్యార్థులకు మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని డిస్టిక్ మెంటల్ హెల్త్ అండ్ కెరియర్ గైడెన్స్ కౌన్సిలర్ సిహెచ్ ఫణీంద్ర కుమార్ తెలిపారు. బుధవారం విద్యార్థులకు వివిధ అంశములకు సంబంధించిన గ్రూప్ సెషన్స్, వ్యక్తి గత కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ ఫణింద్ర కుమార్, హెడ్మాస్టర్ వై. హనుమంత రావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కాసు మహేష్రెడ్డి

మాచవరం మండల పరిషత్ ఎన్నికలు నిబంధనల ప్రకారం నిర్వహించాలని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం తన నివా సంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులే ఎన్నికల నిర్వహణలో కిడ్నాప్ లు, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నాయిపాలెం, మల్లఓలు ఎంపిటిసిల కుటుంబ సభ్యులపై సిఐ భాస్కరరావు అక్రమ కేసులు పెడుతున్నారని పోలీసుల అక్రమాలపై హైకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నామన్నారు. ఎన్నికల నిర్వహణలో జిల్లా కలెక్టర్, ఎస్.పి జోక్యం చేసుకోవాలన్నారు. వైసిపి నాయకులను, కార్యకర్తలను వేధిస్తారో వారిని వదిలిపెట్టవ ఎన్నారు. మండల పరిషత్ లో విజయం సాధిస్తే టిడిపికి వచ్చే ప్రయోజనం ఏమి లేదని వైసిపికి ఎటువంటి నష్టం జరగదన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి- తాడేపల్లి

సీడ్ యాక్సెస్ రోడ్‌కు అనుసంధానంగా కేఎల్ రావు కాలనీ ఇల్లు కూలిపోయే బాధితులకు న్యాయంగా నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం తాడేపల్లి పట్టణ కమిటీ ముద్రించిన కరపత్రాలు బుధవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్ చెప్పిన విధంగా బాధితులకు2 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు, ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.మేరీ, కొండలు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - మంగళగిరి

మెడికల్ కాలేజీలు హాస్పిటల్స్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మంగళగిరి నియోజకవర్గంలో జరిగింది బుధవారం. మంగళగిరి నియోజవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మంగళగిరి నియోజవర్గంలో 66,380 కోటి సంతకాల సేకరణ పూర్తి చేసి ఆ సంతకాలు అన్నిటిని డిజిటలైజేషన్ చేయించి వాటిని గుంటూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేర్చి అధ్యక్షుడికి అందించే ప్రక్రియ మంగళగిరి వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, మంగళగిరి మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివ గోపయ్య, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు షేక్ మహబూ, తదితర రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి- తాడేపల్లి

గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టులో భాగంగా ఉండవల్లి ఆరేసిఎం చర్చిలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ బుధవారం (వీసీపీసీ) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సిస్టర్ విద్యా మాట్లాడుతూ తాడేపల్లి మండలంలో 10 గ్రామాలలో బాలల హక్కుల పరిరక్షణ కోసం, బాల్య వివాహాలు నివారణ కోసం, బడి ఈడు పిల్లలు ఎవరూ కూడా బడి బయట ఉండకూడదు అనే లక్ష్యం తో పని చేస్తున్నాము అని పేర్కొన్నారు. ఉండవల్లి గ్రామంలో కూడా ఒక కమిటీ ఉంటే పిల్లలకు ఒక బరోసా నమ్మకం కలుగు తుందన్నారు. ఉండవల్లి సచివాలయం అడ్మిన్ ఇన్‌చార్జి సెక్రెటరీ రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు, కె.అనూష, కె.భాగ్యలక్ష్మి, లంకా కీర్తి, సుద్దపల్లి సుప్రియ, ఎన్.విజయ కుమారి పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వాలదే

ప్రజాశక్తి - మంగళగిరి

మానవ హక్కుల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వాలదేనని నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ జాయింట్ సెక్రెటరీ చదలవాడ సాయి చంద్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సాయి చంద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కులు ప్రతి వ్యక్తికి జన్మ సిద్ధమైనవి మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య సమాజానికి పునాది వంటివని పేర్కొన్నారు. పేదలు, బలహీన వర్గాలు, మహిళలు, చిన్నారులు ఎదుర్కొనే హక్కుల ఉల్లంఘనలను అరికట్టడంలో ప్రభుత్వం, చట్ట వ్యవస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

లింగ ఆధారిత హింసపై ముగిసిన ప్రచారం

ప్రజాశక్తి - తెనాలి

లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 నుంచి ప్రారంభమైన ప్రచార కార్యక్రమాలు బుధవారం తో ముగిశాయి. ముగింపు కార్యక్రమం జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అంగలకుదురు జడ్పీ హైస్కూల్ లో నిర్వహించారు. డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ టి.శ్రీవాణి మాట్లాడుతూ, స్కూల్ హెచ్ఎం అనురాధ మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ షేక్ మాలిక్, శాంతిభూషణ, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సఖి వన్‌స్టాప్ సెంటర్ గోపి, సూపర్‌వైజర్ వెంకటరమణ పాల్గొన్నారు.

మురుగునీరు, వ్యర్థాలతో విద్యార్థుల ఇక్కట్లు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

వచ్చని పంట పొలాలకు నీరందించే పంట కాలవను పాడు చేశారు సరే, విద్యాబుద్ధులు నేర్చుకునే విద్యార్థులను రోగాల బారిన పడకుండా కాపాడాలంటూ ఎంటిఎంసీ పరిధిలోని, కుంచనపల్లి అరవింద రాజా నగర్ వాసులు గగ్గోలు పెడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం పంట కాలువలో విచ్చలవిడిగా బహుళ అంతస్తుల భవనాలలో వాడిన వ్యర్థపు నీరును యథేచ్ఛగా పైపులు వేసి మరి పంట కాలువను కలుషితం చేశారు. ఇటీవల కాలంలో కాలువలో పారుదల లేక దోమలు అధికంగా ప్రబలి, అరవింద స్కూల్ పక్కన దుర్గంధం వెదజల్లుతూ స్కూల్‌కు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులు రోగాల బారిన పడతామేమో అని భయాందోళన చెందుతున్నారు. అధికారులు మాత్రం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తామంటూ పంట కాలువలో మురుగు నీరు పారుతున్న పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం చదువుకునే పిల్లల పాఠశాల వద్ద అయినా మురుగునీరు దుర్గంధం వెదజల్లకుండా, దోమలు ప్రబలకుండా ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా అధికారులు కాపాడాలని స్థానికులు, అరవింద స్కూల్ యాజమాన్యం కోరుతున్నారు.

అరవింద హైస్కూల్ ఎదురు ఉన్న పంట కాలువ దుస్థితి

ఘనంగా ఎన్జీవో యూనిట్ అభినందన సభ

అభినందనలో సభలో పాల్గొన్న సభ్యులు

ప్రజాశక్తి - తెనాలి

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తెనాలి యూనిట్ నూతన కార్యవర్గం అభినందన సభ మంగళవారం రాత్రి స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. యూనిట్ అధ్యక్షులు వి.భిక్షాలు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు గంటశాల శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్, తాహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ పాల్గొన్నారు. కార్యవర్గం ఘన విజయాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒకే ప్యానెల్‌లో ఒకే కుటుంబం నుంచి దాసరి అనిల్ కుమార్, ధనలక్ష్మి విజయం సాధించటం హర్షణీయ మన్నారు. కార్యక్రమంలో భాగంగా ఏపి ఎన్జీవో మాజీ అధ్యక్షులు కొల్లి సుబ్బారావు కుటుంబ సభ్యులను సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ డి.చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.వీరేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం.శేషుబాబు, కె.సరోజిని, పి.దాసయ్య, ఎన్.పిచ్చివర్మ, ఈ. ధనలక్ష్మి, జాయింట్ సెక్రెటరీలు సుజన్ మోర్స్, కెవిబి కిషోర్, పి.మహేష్ బాబు, వివిఎస్ శేఖర్, టిజిఎస్ సూర్యకుమారి, డిఈసి మెంబర్ టి.సాయిశంకర్ పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

విజయవాడలోని కేవీఎస్ఆర్ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఈనెల 3, 4 తేదీల్లో డిపార్ట్మెంట్ బయోటెక్నాలజీ స్పాన్సర్షిప్‌తో "బయో ఫార్మాసిటికల్ ప్రోడక్ట్ డెవలప్మెంట్ అండ్ నానో క్యారియర్ డిజైన్ ఫర్ ఎంజైమ్ బేసిడ్ సైటోటాక్సిక్ థెరాప్యూటిక్స్ ఇన్ కాన్సర్ ట్రీట్మెంట్" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారిన అధ్యాపకులు బుధవారం తెలిపారు. బీఫార్మసీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అక్ష సాత్విక, డాక్టర్ కె.సౌజన్య మార్గదర్శకత్వంలో " డాకింగ్ అధ్యయనాలు" అనే అంశంపై చేసిన ప్రెజెంటేషన్‌కు మొదటి బహుమతి లభించింది. అలాగే ఫార్మా డి తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు హర్షిత, అక్షిత, వి.పద్మజ మార్గనిర్దేశంలో టీకా కోసం మైక్రోబైమ్ థెరపీ అంశంపై చేసిన ప్రదర్శనకు మూడవ బహుమతి అందుకున్నారు. నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కరస్పాండెంట్ రేవ్. సిస్టర్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. పాములరెడ్డి , అధ్యాపక వర్గం హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల కృషి ఈ విజయాలకు కారణమని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి.

నల్లబర్లీ పొగాకు సాగు నిషేధం : తహశీల్దార్ హేనా ప్రియ

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని వరగాని, గోగులమూడి గ్రామాలలో నల్లబర్లీ పొగాకు నాటుతున్నారు అని సమాచారం తెలుసుకొని మండల టాస్క్ ఫోర్స్ టీం అయిన తహశీల్దార్, సబ్ ఇన్‌స్పెక్టర్, మండల వ్యవసాయ అధికారి పొలాలను సందర్శించి వారు నాటుతున్న పొగాకు మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. రైతులు 740 జీవో నెంబర్ ను అతిక్రమించి నల్లబర్లీ పొగాకు సాగు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని అదే విధంగా తెల్లబర్లీ పొగాకు వేసుకుంటే ఖచ్చితంగా బాండ్ చూపించి నాటుకోవాలని టాస్క్ ఫోర్స్ చైర్మన్ హేనా ప్రియ రైతులకు తెలియజేశారు. రైతులందరూ ప్రభుత్వాన్ని సహకరించి నల్లబర్లీ సాగును మానుకొని ప్రత్యామ్నాయ పంటలుగా మొక్కజొన్న, శనగ వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.సుబ్రహ్మణ్యం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పెదనందిపాడు ఎస్ఐ అద్దంకి మధు పవన్, రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లబర్లీ పొగాకును స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ టీం

స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలి : డాక్టర్ ప్రియాంక

ప్రజాశక్తి - తెనాలి

కీటక జనిత స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని నందులపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వి.ప్రియాంక చెప్పారు. ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మలేరియా, ఫైలేరియా సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ వ్యాధి ఒక రకమైన పురుగు కుట్టడం వలన వ్యాపిస్తుందన్నారు. ఈ పురుగు ఎక్కువగా పొలాలు, అడవులు, గడ్డి చేలలో ఉంటాయని, ఆయా ప్రాంతాల్లో పనిచేసే వారిని కుట్టడం ద్వారా వ్యాధి వచ్చే అవకాశం ఉందని అన్నారు. పురుగు కుట్టినపుడు శరీరంపై దద్దుర్లు రావడం, జ్వరం, దగ్గు, తలనొప్పి, కండరాల వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి నివార ణకు అన్ని ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, ఎవరికైనా లక్షణాలు కనిపిస్తే వారు సకాలంలో చికిత్స చేయించుకునే విధంగా చూడాలని కోరారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు ఎస్.ఉమా కాంత్, వి.పున్నారెడ్డి, సిబ్బంది ఎ.బాలచంద్రమౌళి, జి.రవి కుమార్, డి.శ్రీనివాసరావు, బి.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

372 రోజులుగా సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావలసిన నష్ట పరిహారం కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 372వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో వేము రిబ్కా, వేముల లక్ష్మి, మొలకా శారదా, మధిర మరియమ్మ, దామవరపు సువర్ణకుమారి కూర్చున్నారు. దీక్షలను సిఐటియు పట్టణ కార్యదర్శి వేములదుర్గారావు, కార్మికుల నాయకులు కూరపాటి స్టీవెన్, సాంబశివరావు, రమాదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో బి.అంకయ్య, ఎం. ఆశీర్వాదం, తుపాకుల నాగేశ్వరావు,డి నాగేశ్వరావు, సుభాని, రహీమ్ముల్లా, ఇశ్రాయిల్, హగ్గయ్య, దేవా, ఈమంబీ, శారమ్మ, నాగమల్లేశ్వరి, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో బొలినేని చంద్రిక ప్రతిభ

ప్రజాశక్తి - మంగళగిరి

చంద్రిక

ఈ నెల 2 తేదీ నుండి 10 తేదీ వరకు టర్కీలో జరుగుతున్న ఏషియన్ సీనియర్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్స్ లో ఇండియా తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము, గుంటూరు జిల్లా మంగళగిరి కి చెందిన సీనియర్ అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ బొలినేని చంద్రిక ఫ్లస్ 84 కేజీ విభాగంలో ఓవరాల్ బ్రాంజ్ మెడల్ సాధించిందని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మకుల విజయ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని బుధవారం తెలియజేశారు. చంద్రికను, కోచ్ నరేంద్రని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ చైర్మన్ వంశీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్స్ బి.ప్రసాద్, పి.భాస్కరరావు, జాయింట్ సెక్రెటరీలు సాయి రేవతి, ఎస్.డి. మస్తాన్‌వలి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పవన్ కుమార్, మల్లేశ్వరరావు, సందీప్, మధుబాబు, సుభాని అభినందనలు తెలిపారని వారు తెలిపారు.

పంట వ్యర్థాలను తగలపెట్టవద్దు

ప్రజాశక్తి - కొల్లిపర

పంట కోతల అనంతరం వర్థాలను తగలబెట్టకుండా భూమిలో కలియ దుండటం చేయాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని అన్నవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పంట అవశేషాల యాజమాన్యం, నేల ఆరోగ్య పరిరక్షణ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంబటి మురళీకృష్ణ

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలి

ప్రజాశక్తి - పెదకాకాని

రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలనే ప్రభుత్వ నిర్ణయాని వ్యతిరేకిస్తూ ప్రజలకు అవగాహన కల్పించి కోటి సంతకాలు సేకరించినట్లు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ బుధవారం తెలిపారు. నియోజకవర్గంలో 65 వేలమంది ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాలు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎం.మల్లికార్జున్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు గోళ్ల జ్యోతి, ఉయ్యూరు సతీష్ రెడ్డి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గద్దల ప్రకాష్, జొన్నల వెంకటరెడ్డి, బీసీ సెల్ నాయకులు వేణు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

14న బాపు స్మారక పురస్కారాల ప్రదానోత్సవ సభ

ప్రజాశక్తి-గుంటూరు

బాపు-రమణ-బాలు కళాపీఠం, మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ ఆధ్వర్యంలో డిసెంబరు 14న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ బంగ్లా రోడ్డులోని భారతీయ విద్యాభవన్‌లో బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఆడిటోరియంలో బాపు స్మారక పురస్కారాల ప్రదానోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు కళాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ రమణ యశస్వి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో సుప్రసిద్ధ సినీ దర్శకులు వర ముళ్ళపూడి, చిత్రకారులు గిరిధర్ అరసవల్లి, కార్టూనిస్టు హరి వెంకటరమణ (హరి) సుప్రసిద్ధ సినీ దర్శకులు, చిత్రకారులు, కార్టూనిస్టు స్వర్గీయ బాపు స్మారక పురస్కారాలు అందుకోనున్నారని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రిపుల్ గిన్నీస్ వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ హాజరవుతారని, రెడ్‌క్రాస్ ఆంధ్రప్రదేశ్ శాఖ వైస్ ఛైర్మన్ పి. రామచంద్రరాజు, సుప్రసిద్ధ రచయిత, చీఫ్ విప్ డాక్టర్ యం.ప్రభాకర్ పాల్గొంటారని తెలిపారు.

మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

హక్కులు హరించేందుకే లేబర్ కోడ్‌లు

రౌండ్‌టేబుల్ సమావేశంలో కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

కార్మికుల్ని పెట్టుబడిదారులకు కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం అరండల్‌పేటలోని ఎల్‌ఐసి ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో లేబర్ కోడ్‌లు - ఉద్యోగులు, కార్మికులపై ప్రభావం అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎల్‌ఐసి ఎంప్లాయీస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ ఉపాధ్యక్షులు ఆర్‌విఎస్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనేక పోరాటాలతో, త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, యాజమాన్యాల ప్రయోజనాల కోసం ఏకపక్షంగా నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చారని విమర్శించారు. కార్మికుల హక్కులను హక్కులను, సంక్షేమాన్ని హరించే విధంగా తెచ్చిన ఈ లేబర్ కోడ్‌లను వారి సంక్షేమం కోసం తెచ్చామని ప్రచారం చేయటం పెద్ద మోసపూరిం అన్నారు. కంపెనీల కోసమే కార్మిక చట్టాలను సరళీకరించారన్నారు. కార్మికుల్లో 90శాతంగా అసంఘటిత రంగంలోనే పనిచేస్తున్నారని, ఇప్పటికే ఉన్న చట్టాల ప్రకారం అమలు చేయాల్సిన కనీస వేతనాలు, పిఎఫ్ వంటి సదుపాయాలను వారికి నిరాకరిస్తున్నారన్నారు. ఐటి రంగంలోనూ పని పరిస్థితులు అస్థవ్యస్థంగా ఉన్నాయన్నారు. రాత్రి వేళల్లోనూ మహిళా కార్మికులు పనిచేసేలా చట్టాలు మార్పు చేశారన్నారు. ఈ లేబర్ కోడ్‌లను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సలీం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే ఇండియన్ లేబర్ సదస్సును 2015 నుండి నిర్వహించట్లేదన్నారు. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పక్కన పెట్టిందన్నారు. లేబర్ కోడ్‌ల రద్దు కోసం 2026 ఫిబ్రవరిలో దేశ వ్యాప్త సమ్మెకు ఉద్యోగులు, కార్మికులు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో వివిధ ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ సంఘాల నాయకులు బి.లక్ష్మణరావు, ఎం.సాంబశివరావు, వివికె.సురేష్, విఆర్.గోపాలకృష్ణ, బి.ముత్యాలరావు, డి.సైదులు, జి.వెంకయ్య, ఆర్.విజయరాఘవ, జె.రాజేంద్రప్రసాద్, డి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

14న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలులోని ఆర్‌విఐటి ఇంజినీరింగ్ కాలేజిలో ఈనెల 14న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ తెలిపారు. టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బుధవారం బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం ఆహ్వాన కరపత్రాన్ని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశాల్లో విద్యారంగ సమస్యలపై చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విదంగా ఉపాధ్యాయవర్గ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎఎన్.కుసుమకుమారి, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎం.డి.దౌలా, జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎండి.షకీలా బేగం, కె. రంగారావు, బి.ప్రసాద్, ఎం. కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

వికలాంగులకు గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే టిడ్కో గృహాలు

పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో వికలాంగులకు టిడ్కో గృహాలను గ్రౌండ్ ఫ్లోర్ లోనే మంజూరయ్యేలా చూస్తామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. వాటితో పాటూ ఎవరికీ మంజూరు చేయని టిడ్కో ఇళ్లలో వికలాంగులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతుల కోసం నిర్వహించిన క్రీడా పోటీల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడల్లో రాణించిన వికలాంగులకు జాతీయ స్థాయి మరియు పారావలింపిక్స్ వంటి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సహకారం అందిస్తామన్నారు. సిఎం చంద్రబాబు విభిన్న ప్రతిభావంతులకు ఇచ్చిన ఏడు వరాలు సక్రమంగా అమలయ్యేలా చూస్తామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, నైపుణ్య శిక్షణ, విద్య, వ్యాపార రుణాలు అందిస్తామన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తా మన్నారు.

వికలాంగుల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక...

విభిన్న ప్రతిభావంతుల అవసరాల దృష్ట్యా వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా వసతులు, సమయం కేటాయించి వారి సమస్యలు పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ప్రతి నెలా 4వ శనివారం కలెక్టరేట్‌లో విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో రెండేళ్ల పాటూ వికలాంగుల సంక్షేమ శాఖకు డైరెక్టర్‌గా పని చేయడం వలన వారి సంక్షేమం తనకు ప్రాధాన్యత అంశంగా మారిందన్నారు. తాను డైరెక్టర్‌గా ఉన్న రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ వికలాంగుల హక్కుల నిబంధనలు 2023 రూపొందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్‌పర్సన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారి పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు కోసం ఐక్య పోరాటాలు : కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

సిపిఎస్ రద్దు చేసి, జిపిఎస్ వంటివి ఉద్యోగులు అంగీకరించట్లేదని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాల్సిందేనని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్ పునరుద్ధరించాలని కోరుతూ ఎపిసిపిఎస్‌యుఎస్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆత్మగౌరవ సభ నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తిరుమలరెడ్డి అధ్యక్షత వహించారు. కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా సిపిఎస్ రద్దు చేయట్లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులకు వ్యతిరేకంగా ఉందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్‌లు తెచ్చారన్నారు. ఇవి అమలైతే భవిష్యత్‌లో కార్మికులతోపాటు, ఉద్యోగులకూడా నష్టమని తెలిపారు. అదే విధంగా పెన్షన్ చట్టాన్ని పార్లమెంట్ చేసిన సవరణ ఫలితంగా ఉద్యోగులకు వేతన సవరణ చేసిన ప్రతిసారీ పెన్షనర్లకూ పెంచే అవకాశం లేకుండా నిబంధనలు మార్చారన్నారు. పెన్షన్ ఉద్యోగుల హక్కు అని, దానికి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, రిటైర్మెంట్ తరఆత సామాజిక భద్రత లేకుండా చేస్తున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల్లోని సిపిఎస్ ఉద్యోగులు ఐక్యంగా ఓపిఎస్ రద్దు చేసే వరకూ పోరాడాలని పిలుపునిచ్చారు. తిరుమలరెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానంలో పదవీ విరమణ చేసిన వారికి రూ.1200లు, రూ.1400లు పెన్షన్ వస్తుందన్నారు. సిపిఎస్ విధానం అత్యంత లోపభూయిష్టంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సాంబశివరావు, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు బాజీ, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బసవలింగారావు, సిపిఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దయానందకుమార్, కిషోర్, సైదావలి, శివన్నారాయణ, మున్నీ నాయక్, ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో డిఆర్‌ఒకు వినతిపత్రం అందచేశారు.

మానవ హక్కుల దినోత్సవంపై న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

మాట్లాడుతున్న సయ్యద్ జియాఉద్దీన్

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గుంటూరులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో మాట్లాడుతూ న్యాయ విద్యార్థులుగా మానవ హక్కుల భావన, న్యాయ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని, మానవ హక్కుల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ సంవత్సరం థీమ్ మానవ హక్కుల భావన, దైనందిన అవసరాలు వీటి యొక్క ముఖ్య ఉద్దేశం అందరికి సమానత్వం , గౌరవం కలిగించడం, కనీస అవసరాలైన గాలి, నీరు, మాట్లాడే స్వేఛ్ఛ ప్రతి ఒక్క మనిషి హక్కు అని తెలిపారు. న్యాయ సహాయం కావాల్సిన పేదవారికి , బలహీన వర్గాల వారికి ఉచితంగా న్యాయ సహాయం అందించాలని విద్యార్థులకు తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన మానవ హక్కుల గురించి విపులంగా వివరించారు. ప్యానెల్ అడ్వకేట్ కట్ట కాళిదాసు మాట్లాడుతూ ఆర్థికంగా, సాంఘికంగా ప్రతి ఒక్కరూ సమానమేనని వారి హక్కుల కోసం పోరాడాలని తెలిపారు. లావిద్యార్థులుగా ప్రతి ఒక్క చట్టం గురించి తెలుసుకొని ఉండాల్సిన బాధ్యత సోషల్ ఇంజనీర్స్‌గా న్యాయవాదుల బాధ్యత అని తెలిపారు. మీడియేషన్ అడ్వకేట్ వసుమతి పూర్ణిమ మాట్లాడుతూ భవిష్యత్తు న్యాయవాదులుగా న్యాయం కోసం పోరాడాలని విలువలతో కూడిన బాధ్యతతో ప్రజలకు న్యాయం అందించే బాధ్యత ఉందని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇళ్ల మధుబాబు, మానవ హక్కుల గురించి విద్యార్థులకు వివరించారు. ఏసి కాలేజీ వైస్ ప్రిన్సిపల్ కిరణ్, ఏసి కాలేజీ లా విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కారాగారంను సందర్శించి అక్కడ ఉన్న ఖైదీలకు మానవ హక్కుల గురించి, దైనందిన అవసరాల గురించి విపులంగా వివరించారు . ఈ కార్యక్రమంలో గుంటూరు రెండవ అదనపు జిల్లా జడ్జి వై.నాగరాజ తదితరులు పాల్గొన్నారు.